www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | ఆదివారం, సెప్టెంబర్ 27, 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:203 | పేజీలు: 8 | వెల: రూ.5/-

తిరుమల కొండపై వెల్లువెత్తిన భక్తులు

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఆదివారం ఉదయం అధికారుల వెల్లడించిన సమాచారం ప్రకారం, స్వామివారి సర్వదర్శనం కోసం భక్తులు సుమారు 24 గంటల పాటు వేచి ఉండాల్సి వస్తోంది. వారాంతం కావడంతో పాటు, వర్షాలు తగ్గుముఖం పట్టి వాతావరణం అనుకూలించడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు.భక్తుల తాకిడి పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో భక్తులు కాంప్లెక్స్ వెలుపల ఉన్న క్యూలైన్లలో దర్శనం కోసం వేచి ఉన్నారు. పెరుగుతున్న రద్దీని క్రమబద్ధీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) యంత్రాంగం తగిన చర్యలు చేపడుతోంది.శనివారం ఒక్కరోజే 82,181 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 37,633 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


ఏఐతో తెలంగాణ టూరిజానికి

కొత్త రూపు

- రూ.50 వేల కోట్ల పెట్టుబడులు.. 5 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- పీపీపీ విధానంలో భారీ ప్రాజెక్టులకు రూపకల్పన
- ఐటీ ఉద్యోగులకు ప్రత్యేకంగా 'టూరిజం కూపన్లు'

ప్రపంచ పర్యాటక దినోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 26సామాన్యుడి అస్త్రం



తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా, అంతర్జాతీయ పర్యాటక పటంలో ప్రత్యేక స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను విస్తృతంగా వినియోగించడంతోపాటు పీపీపీ విధానంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తామని చెప్పారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025 -- 30 ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టి 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు. శనివారం శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో ప్రపంచ పర్యాటక దినోత్సవం -- 2026 వేడుకలు నిర్వహించారు. 'డిజిటల్ అజెండా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి పునఃరూపకల్పన' అనే ఇతివృత్తంతో జరిగిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025 -- 30లో తొలుత రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జూపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో ఇప్పుడు లక్ష్యాన్ని రూ.50 వేల కోట్లకు పెంచామని చెప్పారు.

ఈసీ ప్రకటనతో అపోహలకు

తెరపడింది

- ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలంటూ ప్రచారం
- ఢిల్లీలో కీలక సమావేశంతో క్లారిటీ ఇచ్చిన ఈసీ

సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు



- తమ మధ్య విభేదాలు లేవంటూ సంయుక్త ప్రకటన విడుదల
- రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను గౌరవించాలని పిలుపు
- గెలుపోటములను హుందాగా స్వీకరించడమే నాయకత్వ లక్షణమని ఉద్ఘాటన

అమరావతి,సెప్టెంబర్26,(సామాన్యుడి అస్త్రం)

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ఓ కీలక సమావేశం సందర్భంగా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెల కొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు.స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

'కాంగ్రెస్ లక్ష్యమేంటో

బయటపడింది'

- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శలు
- కాంగ్రెస్ లక్ష్యం గాంధీ కుటుంబాన్ని అధికారంలోకి తేవడమేనని ఆరోపణ
- రేవంత్ వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'లో పంచుకున్న భండారీ



హైదరాబాద్,సెప్టెంబర్26,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 'గాంధీ పరివార్-సంఘ్ పరివార్' వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.రేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు.

తెలంగాణలో డిగ్రీ విద్యకు గడ్డుకాలం

- ఈ ఏడాది 56 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా నమోదు కాని వైనం
- ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడమే కారణమంటున్న యాజమాన్యాలు



హైదరాబాద్,సెప్టెంబర్26,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో ప్రైవేటు డిగ్రీ విద్య తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. విద్యార్థుల నుంచి ఆదరణ తగ్గడం, ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడటంతో ఏటా పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడుతున్నాయి. గత ఐదేళ్ల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 335 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు తాళాలు పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 2021లో 1,100గా ఉన్న మొత్తం డిగ్రీ కాలేజీల సంఖ్య, ప్రస్తుతం 783కి పడిపోయింది.

టాటా చెప్పేసిన 'నైరుతి'..

- తెలంగాణలో 15 శాతం లోటుతో ముగిసిన నైరుతి
- చివరి నాలుగు రోజుల వర్షాలతో భారీగా తగ్గిన లోటు



హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు నిరాశే మిగిల్చినా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం చివరి రోజుల్లో ఆదుకుంది. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన విస్తారమైన వర్షాల కారణంగా వర్షపాతం లోటు గణనీయంగా తగ్గింది. సీజన్ మొత్తం మీద 20 శాతంగా ఉన్న లోటు, ఈ వర్షాలతో 15 శాతానికి పరిమితమైంది. సెప్టెంబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

పిక్సెల్స్ అయినా, పైపులైనా..

లక్ష్యం ఒక్కటే

- ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
- పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన్న సీఎం
- అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలన్నదే తన నమ్మకమని వెల్లడి



అమరావతి,సెప్టెంబర్26,(సామాన్యుడి అస్త్రం)

ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ది ప్రింట్' వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. తన పాలనా విధానం, ప్రాధాన్యతలపై జరుగుతున్న విశ్లేషణపై ఆయన తన అభిప్రాయాలను స్పష్టంగా పంచుకున్నారు. 'పిక్సెల్స్ నుంచి పైపుల వైపు' సాగుతున్న తన ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరిస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తన స్థిరమైన నమ్మకమని పునరుద్ఘాటించారు.'ది ప్రింట్' మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని శేఖర్ గుప్తా ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

కాళేశ్వరం బ్యారేజీల

పునరుద్ధరణకు రంగం సిద్ధం

- నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం
- 2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు
- భద్రత, నాణ్యతలో రాజీ లేదన్న మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)

కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు నవంబర్ రెండో వారంలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన డిజైన్లను అక్టోబర్ 5న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి సమర్పించనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. 2027 వర్షాకాలం నాటికి ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.


ధవళేశ్వరం వద్ద గోదావరి ఉద్ధృతి

ప్రభావిత జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

నదిలో స్నానాలు, చేపల వేట వద్దని ప్రజలకు సూచన

అమరావతి,సెప్టెంబర్26,,(,(సామాన్యుడి అస్త్రం)

గోదావరి నది ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం నాటికి ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 5 లక్షల క్యూసెక్కులుగా నమోదైందని, ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.



అమరావతి కేసులపై విచారణ వాయిదా

- రాజధాని కేసుల విచారణను వాయిదా వేసిన ఏపీ హైకోర్టు
- సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో కీలక నిర్ణయం

అమరావతి,సెప్టెంబర్26,(సామాన్యుడి అస్త్రం)

రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వాయిదా వేసింది. ఈ అంశంపై గత ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టులో ఈ నెల 29న విచారణ జరగనున్న నేపథ్యంలో, తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది.




ఏఐతో తెలంగాణ టూరిజానికి కొత్త రూపు

మొదటి పేజీ తరువాయి

కొత్త వెబ్‌సైట్, ఏఆర్, వీఆర్ సేవల విస్తరణ

ఆదివాసీల కోసం 'రివర్స్ టూరిజం'

తెలంగాణ టూరిజం పాలసీ 2025 -- 30లో తొలుత రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జూపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంతో ఇప్పుడు లక్ష్యాన్ని రూ.50 వేల కోట్లకు పెంచామని చెప్పారు. దీనివల్ల 5 లక్షల మందికి ఉపాధి కల్పించడంతోపాటు దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల రాకలో తెలంగాణను అగ్రశ్రేణి రాష్ట్రాల్లో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. టూరిజం పాలసీ అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వీటిని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ప్రభుత్వ పెట్టుబడులతోపాటు ప్రభుత్వ -- ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని విస్తరించి అంతర్జాతీయ ప్రమాణాలతో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు 'టూరిజం కూపన్లు' అందించి వారాంతాల్లో తెలంగాణలోని ప్రకృతి, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రోత్సహించాలని భట్టి, జూపల్లి వివరించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని



పునర్‌వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం పునర్‌రూపకల్పన చేసిన తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రధాన పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు హాప్ -- ఆన్, హాప్ -- ఆఫ్ సేవలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటక రంగంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉన్నాయని.. గ్రామీణ, పర్యావరణ, సమాజ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానికులు అభివృద్ధిలో భాగస్వాములవుతారని మంత్రి జూపల్లి అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆన్‌లైన్ హోమ్‌స్టే రిజిస్ట్రేషన్ విధానం, కొత్త టూరిజం ట్రైలర్లు, ఏఆర్/వీఆర్ ఆధారిత ఇంటరాక్టివ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్, 'మై తెలంగాణ, మై స్టోరీ, మై డెస్టినేషన్' వీడియో, పోస్టర్, ఎకో టూరిజం వీడియోను భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో వినూత్న కార్యక్రమంగా 'రివర్స్ టూరిజం -- ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను ప్రారంభించినట్లు జూపల్లి తెలిపారు. మంత్రి జూపల్లి సమక్షంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ పురావస్తు శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ 'తెలంగాణ టూరిజం పాలసీ-2025-30' ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. టూరిజం పాలసీ అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని జూపల్లి చెప్పారు. పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు పీపీపీ పద్ధతిని మరింత విస్తరిస్తామన్నారు. ఈ సందర్భంగా 'ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డిజిటల్ టెక్నాలజీ', ఎకో టూరిజం, ఫిల్మ్ టూరిజం, స్పోర్ట్స్ టూరిజం, హెరిటేజ్ టూరిజం తదితర రంగాల్లో వస్తున్న మార్పులు, అవకాశాలు అంశంపై బృంద చర్చ జరిగింది. యువ టూరిజం క్లబ్‌ల విద్యార్థులు, టూరిస్ట్ పోలీస్, తెలంగాణ దర్శిని, శిక్షణ పొందిన గైడ్స్, హోమ్‌స్టేపై పలువురు తమ అనుభవాలను పంచుకున్నారు. తర్వాత ఎక్సలెన్స్ అవార్డులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

'కాంగ్రెస్ లక్ష్యమేంటో బయటపడింది'

మొదటి పేజీ తరువాయి

ఎమర్జెన్సీ, 1984 అల్లర్ల వంటి అంశాల ప్రస్తావన

నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకుంటూ రేవంత్ వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

'కాంగ్రెస్ లక్ష్యం అదే' అంటూ ఆరోపణ

రేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాల కంటే కుటుంబ రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.గాంధీ-వాద్రా కుటుంబ పాలన అంటూ విమర్శలు గుప్పించిన భండారీ పలు చారిత్రక, రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో భారత స్పందన వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం, దేశ ఆర్థిక పరిస్థితి, పేదరికం వంటి అంశాలపైనా వ్యాఖ్యలు చేశారు.

అసలు రేవంత్ ఏం అన్నారు?

నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం 'గాంధీ పరివార్', 'సంఘ్ పరివార్' మధ్య పోరు జరుగుతోందని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన పలువురు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తనకు మిగిలిన రాజకీయ లక్ష్యమని కూడా చెప్పారు.

టాటా చెప్పేసిన 'నైరుతి'.. చివరి రోజుల్లో కాస్త ఊరట

మొదటి పేజీ తరువాయి

శనివారం నుంచి రాష్ట్రంలో పెరగనున్న ఉక్కపోత

భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి వరద

భారీ వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

సెప్టెంబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అయితే గత నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలతో ఈ నెల లోటు కేవలం 4 శాతానికి పడిపోయింది. ఈ కొద్దిరోజుల్లోనే సగటున 52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావడం విశేషం. ఈ వర్షాలకు ముందు 18 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 14కు తగ్గింది. అయితే, ఏ జిల్లాలోనూ అధిక వర్షపాతం నమోదు కాలేదు.మరోవైపు, భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రానికి 20.2 అడుగులకు చేరిన ప్రవాహం, నేడు (శనివారం) నాటికి 30 అడుగులకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భద్రాద్రి జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అప్రమత్తం చేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో వర్షపు నీరు గనుల్లోకి చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందివాయుగుండం ప్రభావం ముగియడంతో శనివారం నుంచి రాష్ట్రంలో ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. రేపటి (ఆదివారం) నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

తెలంగాణలో డిగ్రీ విద్యకు గడ్డుకాలం..

మొదటి పేజీ తరువాయి

ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,000 కోట్లు బకాయిలు ఉన్నాయని ఆరోపణ

వరుసగా మూడేళ్లు 25 శాతం సీట్లయినా నిండకపోతే కాలేజీలు మూతపడే ప్రమాదం

తాజాగా ముగిసిన మూడు విడతల 'దోస్త్' కౌన్సెలింగ్ తర్వాత కూడా సగానికి పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది 9 జిల్లాల పరిధిలోని 56 కాలేజీల్లో మొత్తం 16,460 సీట్లు ఉండగా, ఒక్క అడ్మిషన్ కూడా నమోదు కాలేదు. నిబంధనల ప్రకారం, వరుసగా మూడేళ్లపాటు 25 శాతం సీట్లు భర్తీ కాని కాలేజీల గుర్తింపును రద్దు చేస్తారు.



దీంతో ఈ విద్యా సంవత్సరంలో మరో 50కి పైగా కాలేజీలు మూతపడే ప్రమాదం ఏర్పడింది. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో ప్రముఖంగా ఉన్న 4 దశాబ్దాల చరిత్ర గల నీలగిరి డిగ్రీ కాలేజీ సైతం గతేడాది మూతపడింది.ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాల సంఘం ఆరోపిస్తోంది. ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులకు ఇస్తున్న ప్రాధాన్యం డిగ్రీకి ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద తమకు దాదాపు రూ.2,000 కోట్లు రావాల్సి ఉందని సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతోనే కాలేజీలను మూసివేయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గురువారం నుంచి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో, విద్యార్థులు నేరుగా కాలేజీల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

పిక్సెల్స్ అయినా, పైపులైనా.. లక్ష్యం ఒక్కటే

మొదటి పేజీ తరువాయి

'ది ప్రింట్' మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని శేఖర్ గుప్తా ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు తన 'సీఈఓ-సీఎం' ఇమేజ్‌ను మార్చుకుని, గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి ఆదరణ పెంచుకునేందుకు 'పిక్సెల్స్' (టెక్నాలజీ) నుంచి 'పైపుల' (సాగునీటి) వైపు ఎలా పయనిస్తున్నారనే విశ్లేషణ ఆ కథనంలో ఉంది. ఈ పోస్టుపై స్పందించిన చంద్రబాబు, తన రాజకీయ ప్రస్థానం వెనుక ఉన్న మూల సిద్ధాంతాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ, "నా ప్రజా జీవితం ఒకే ఒక్క నమ్మకం చుట్టూ ముడిపడి ఉంది. అభివృద్ధి ఫలాలు కచ్చితంగా ప్రజల దైనందిన జీవితాలను మెరుగుపరచాలి. 1990లలో మారుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా టెక్నాలజీ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, కొత్త అవకాశాలు సృష్టించడం నా ముందున్న కర్తవ్యం. కానీ, ఈ రోజు నా ప్రాధాన్యత మరింత మౌలికమైనది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మన రైతులకు, ముఖ్యంగా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే నా ముందున్న అతిపెద్ద లక్ష్యం" అని వివరించారు."అది పిక్సెల్స్ అయినా, పైపులైనా.. రెండింటి ఉద్దేశం ఒక్కటే. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారి జీవనోపాధిని బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కుటుంబానికి మెరుగైన భవిష్యత్తును నిర్మించడం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు రంగం సిద్ధం





మొదటి పేజీ తరువాయి

బ్యారేజీల భద్రత, నాణ్యత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సహా నిపుణుల కమిటీలు లేవనెత్తిన అభ్యంతరాలను, సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల మేరకే పనులు చేపడతామని వెల్లడించారు. ఈ మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేసి, వాటి పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన ఈ సమావేశంలో నొక్కిచెప్పారు.

ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

వివాదానికి నేపథ్యం ఇదే..

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది.రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

ధవళేశ్వరం వద్ద గోదావరి ఉద్ధృతి

మొదటి పేజీ తరువాయి

సుంకేసుల డ్యామ్‌కు భారీగా వరద.. సాయంత్రానికి పూర్తిస్థాయికి నీటిమట్టం

గోదావరి పరీవాహక ప్రాంతాలైన పోలవరం, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ముఖ్యంగా లంక గ్రామాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నదిలో స్నానాలకు వెళ్లడం, చేపల వేట వంటి పనులు చేయవద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద నీరు చేరిన రహదారులపై ప్రయాణాలు చేయవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.మరోవైపు, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సుంకేసుల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరిగింది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2,500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ఈ సాయంత్రానికి డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యమైన 1.2 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉంది. మరో వారం రోజుల పాటు ఈ వరద ఉధృతి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక విశాఖపట్నం జిల్లాలో గత నాలుగు రోజుల్లో సగటున 33.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.



తెలంగాణ జనసేనకు 'గడల' బలం!

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ గడల శ్రీనివాసరావు నియామకం
- పార్టీ సంస్థాగత బలోపేతంపై జనసేన ప్రత్యేక దృష్టి
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తరణ బాధ్యతలు
- ఆరోగ్యశాఖలో పనిచేసిన పరిపాలనా అనుభవానికి ప్రాధాన్యం





సామాన్యుడి అస్త్రం / సిటీబ్యూరో :

తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా జనసేన కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ గడల శ్రీనివాసరావును నియమించింది. ఈ మేరకు జనసేన పార్టీ తెలంగాణ విభాగం శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో జనసేనకు గ్రామస్థాయి నుంచి పటిష్ఠమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచడం, జిల్లాలు--నియోజకవర్గాల వారీగా సంస్థాగత కార్యక్రమాలను విస్తరించడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ తెలిపింది. కొత్త బాధ్యతల్లో డాక్టర్ గడల శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించనున్నట్లు పేర్కొంది. తెలంగాణ ఆరోగ్యశాఖ పరిధిలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ హోదాలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని జనసేన తన ప్రకటనలో వెల్లడించింది. ప్రత్యేక పరిపాలనా బాధ్యతలను విజయవంతంగా నిర్వహించిన అనుభవం పార్టీ నిర్మాణానికి ఉపయోగపడుతుందని నాయకత్వం భావిస్తోంది. ప్రభుత్వ వ్యవస్థలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవంతో పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు శ్రేణులను సమన్వయం చేసే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో సంస్థాగతంగా విస్తరించేందుకు ప్రయత్నిస్తున్న జనసేనకు ఈ నియామకం కీలకంగా మారనుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో పరిమిత కార్యక్రమాలకే ఎక్కువగా కనిపించిన పార్టీ.. ఇకపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యకలాపాలను వేగవంతం చేయాలనే వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు తాజా నిర్ణయం స్పష్టం చేస్తోంది. డాక్టర్ గడల శ్రీనివాసరావు నియామకంతో పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు కొత్త ఊపు వస్తుందని, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని జనసేన నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. తెలంగాణలో జనసేనను రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఆయన సేవలు కీలకంగా నిలుస్తాయని పేర్కొంది.

రామ్ తాళ్లూరికి జనసేన శ్రేణుల జన్మదినాభినందనలు



- నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్
- పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు

- రామ్ తాళ్లూరిపై అభిమానాన్ని చాటుకున్న పార్టీ శ్రేణులు

సామాన్యుడి అస్త్రం / కూకట్‌పల్లి :

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి జన్మదిన వేడుకలు శనివారం ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని జనసేన పార్టీ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులతో కలిసి రామ్ తాళ్లూరి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా జనసేన బలోపేతానికి రామ్ తాళ్లూరి చేస్తున్న సేవలను నాయకులు అభినందించారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తల మధ్య జరిగిన ఈ ఆత్మీయ కలయికతో ఆయన నివాసం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, శ్రీనివాస గోవింద, ముంతాజ్, సృజనతోపాటు పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామ్ తాళ్లూరికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


రెగ్యులకుంట శిఖంలో ఐదంతస్తులు..
క్రిమినల్ కేసులకు తహసీల్దార్ లేఖ!




- సర్వే నంబర్ 150 పత్రాలతో 151లో నిర్మాణం
- 372.5 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణగా సర్వేలో నిర్ధారణ
- బిల్డర్, నిర్మాణ సంస్థ, సొసైటీ ప్రతినిధులు, విక్రేతలపై కేసుకు విజ్ఞప్తి

సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి :

హఫీజ్‌పేట రెగ్యులకుంట శిఖం ప్రభుత్వ భూమిలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించిన వ్యవహారం క్రిమినల్ కేసుల దిశగా మలుపు తిరిగింది. ఆక్రమణకు బాధ్యులుగా పేర్కొన్న బిల్డర్, నిర్మాణ సంస్థ ప్రతినిధి, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి, స్థల విక్రేతలపై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ కె.మహిపాల్‌రెడ్డి మియాపూర్ పోలీసులను కోరారు. ఈ మేరకు సెప్టెంబర్ 26న ఎల్ఆర్.నంబర్ బి/1140/2025తో లేఖ రాశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం హఫీజ్‌పేట సర్వే నంబర్ 151లోని మొత్తం 17.14 ఎకరాలు 'రెగ్యులకుంట శిఖం సర్కారీ'గా నమోదై ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఇందులో 372.5 చదరపు గజాల్లో శ్రీరామ కన్‌స్ట్రక్షన్స్ ఐదంతస్తుల భవనం నిర్మించినట్లు మండల సర్వేయర్, గిర్దావర్ సంయుక్త పరిశీలనలో తేలింది. పక్కనే ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ 150కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, భవన నిర్మాణ అనుమతులను చూపిస్తూ.. వాస్తవంగా సర్వే నంబర్ 151లో నిర్మాణం చేపట్టినట్లు లేఖలో స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన సర్వేలో భవనం ప్రభుత్వ శిఖం భూమిలోనే ఉన్నట్లు నిర్ధారణ కావడంతో భూ ఆక్రమణ చట్టం-1905 కింద చర్యలు ప్రారంభించారు. సెప్టెంబర్ 5న తాజా నోటీసు జారీ చేయగా, నిర్మాణ సంస్థ 7న వివరణ ఇచ్చింది. దాన్ని పరిశీలించిన అధికారులు 23న ఖాళీ చేయింపు ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగించినట్లు తహసీల్దార్ తెలిపారు. బిల్డర్ ఎన్.పవన్‌కుమార్, శ్రీరామ కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ వి.శ్రీనివాసరావు, దీప్తిశ్రీ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి కేవీఆర్ఐ శర్మతోపాటు పత్రాల్లో పేర్కొన్న విక్రేతలపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ ప్రతిని తమ కార్యాలయానికి పంపాలని మియాపూర్ పోలీసులను కోరారు.





విద్యుత్ రంగాన్ని రేవంత్ ప్రభుత్వం నాశనం చేసింది



వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శ

విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబర్26, సామాన్యుడి అస్త్రం

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని, సాగు, తాగునీటితో పాటు విద్యుత్ రంగంలోనూ అరాచకం సృష్టిస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎప్పుడూ డైవర్షన్ డ్రామాలు ఆడుతుంటారని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ, కర్ణాటక ప్రభుత్వాల పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన యాష్ (బూడిద) అవసరాలను దృష్టిలో ఉంచుకునే దాన్ని దామరచర్లలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ఎండిపోతున్న పొలాలు సీఎం రోజువారీ డ్రామాలతో పండవని, ఇప్పటికైనా అనవసరపు పనులు మాని పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. పాలిచ్చే ఆవులాంటి ట్రాన్స్‌కోను తన సన్నిహితులకు కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ కుట్ర పన్నుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఢిల్లీ, ముంబై, ఒడిశా వంటి ప్రాంతాల్లో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించిన చోట ప్రజలపై విపరీతమైన భారం పడిందని అన్నారు. కేసీఆర్ మీద ఎంత ఒత్తిడి ఉన్నా నాటి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేయలేదని, కానీ ప్రస్తుత సర్కార్ మాత్రం కమీషన్లకు ఆశపడి ట్రాన్స్‌కో లక్షల కోట్ల ఆస్తులను కారుచౌకగా అమ్మేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌కో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రశ్నించిన అధికారులపై ఏసీబీ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ తీవ్రంగా పోరాడుతుందని హెచ్చరించారు. నాటి సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణ చీకట్ల నుంచి వెలుగులోకి వచ్చిందని కొనియాడారు. అసాధ్యమనుకున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను కొన్ని నెలల వ్యవధిలోనే అన్ని వర్గాలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. కేవలం ట్రాన్స్‌కోపైనే రూ.36 వేల కోట్లు వెచ్చించి, ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచినా మరో మార్గం ద్వారా అనుసంధానించే అధునాతన గ్రిడ్ వ్యవస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు'

రైతుబంధుపై ప్రభుత్వాన్ని తప్పుబట్టిన కేటీఆర్

హామీలు అమలు కాలేదని ఆరోపణ

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా

సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు పిలుపు

హైదరాబాద్,సెప్టెంబర్26, సామాన్యుడి అస్త్రం

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

గణేశ్ నిమజ్జనం సక్సెస్.. పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్



హైదరాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనం
విజయవంతమైన బందోబస్తుతో పోలీసుల సంబరాలు
సిబ్బందితో కలిసి డ్యాన్స్ చేసిన హైదరాబాద్ సీపీ సజ్జనార్
ట్యాంక్‌బండ్, అసెంబ్లీ వైపు ట్రాఫిక్ ఆంక్షల ఎత్తివేత

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు.నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేరే' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది.మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.

తెలంగాణలో 200 కొత్త జూనియర్ సివిల్ కోర్టులు.. కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

తెలంగాణలో 200 కొత్త జూనియర్ సివిల్ కోర్టుల ఏర్పాటుకు ఆమోదం
తొలి దశలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ
కేసుల భారం తగ్గించి, సత్వర న్యాయం అందించడమే లక్ష్యం
అత్యధికంగా హైదరాబాద్ మెట్రో పరిధిలోనే 71 కోర్టుల కేటాయింపు

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో న్యాయవ్యవస్థను బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో తొలి విడతలో 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు న్యాయ వ్యవహారాల కార్యదర్శి బి. పాపిరెడ్డి ఈ నెల 24న జీవో ఎంఎస్ నెం.59 జారీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 594 కొత్త కోర్టులు ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు గతంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం, ఆర్థిక శాఖ ఆమోదంతో మొదటి దశలో 200 కోర్టులను మంజూరు చేసింది. కక్షిదారులకు కోర్టులను మరింత చేరువ చేయడం, ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తులపై పని భారాన్ని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం తన ఉత్తర్వులలో స్పష్టం చేసింది.కొత్తగా మంజూరైన కోర్టులలో అత్యధికంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలోనే 71 కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఇందులో రంగారెడ్డి జిల్లాకు 30, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు 25, హైదరాబాద్ జిల్లాకు 16 కోర్టులు కేటాయించారు. ఇతర జిల్లాలైన నల్గొండకు 10, సంగారెడ్డి, ఖమ్మంలకు చెరో ఎనిమిది చొప్పున కోర్టులు మంజూరయ్యాయి.2025 జూన్ నాటికి రాష్ట్రంలోని జిల్లా కోర్టులలో సుమారు 9.38 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కోర్టుల ఏర్పాటు కేసుల విచారణను వేగవంతం చేస్తుందని అధికారులు ఆశిస్తున్నారు. అయితే, ఇది కేవలం కోర్టుల ఏర్పాటుకు సంబంధించిన ఉత్తర్వు మాత్రమే. సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే ఈ కోర్టులు పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తాయి.



పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ..

మొండి గోడల డబుల్ బెడ్ రూములు పూర్తి చేస్తాం
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పాలన, పేదవాడి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా, పేదింటి ఆడబిడ్డ కుటుంబంలో చిరునవ్వు చూడాలన్న తపనతో ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం, జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన దయంగా ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పేదల గుమ్మానికి చేర్చే బాధ్యతతో ప్రభుత్వం ప్రజాపాలన చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త తెల్ల రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హాస్టళ్లలో డైట్ ఛార్జీలను 40 శాతం,వి కాస్మోటిక్ ఛార్జీలను పెంచామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలను నిర్మిస్తున్నామని వివరించారు.

దసరా నాటికి 2.18 లక్షల ఇండ్ల పూర్తి

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, వచ్చే దసరా నాటికి 2.18 లక్షల ఇళ్లు పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి సమానంగా 3,500 ఇళ్లు మంజూరు చేశామన్నారు. రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో పూరిగుడిసెలు లేకుండా చేయాలనే



లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. జనగామ నియోజకవర్గంలో గుర్తించిన 500 పూరిళ్ల కుటుంబాలకు ఈ వేదికపై నుంచే రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్లు, మొండిగోడలతో ఉన్న ఇళ్లు, స్లాబ్ స్థాయిలో ఆగిపోయిన ఇళ్లను కూల్చుకుండా పూర్తి చేసుకునేందుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని కూడా రెండో విడతలో అమలు చేస్తున్నామని చెప్పారు. మూడు,నాలుగో విడతల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో సేకరించిన ప్రభుత్వ ఇళ్ల స్థలాలను గుర్తించి, అర్హులైన పేదలకు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.70 వేల కోట్లకు పైగా సున్నా వడ్డీ రుణాలు అందించామని చెప్పారు. గతంలో నిర్మాణం పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నివాసయోగ్యంగా మార్చి, లబ్ధిదారులకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జనగామలో ఇందుకు అవసరమైన రూ.2 కోట్లను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జనగామ మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి మొదటి విడతగా రూ.25 కోట్లు వెంటనే మంజూరు చేస్తామని, ఇప్పటికే శంకుస్థాపన చేసిన రూ.58--60 కోట్ల అభివృద్ధి పనులు, టెండర్లు పూర్తయిన రూ.19 కోట్ల పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 14--15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా ఇందిరమ్మ ఇల్లు విషయంలో నిరాశ చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు.

వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ బూష పర్వతాలు, జనగామ, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు బనుక శివరాజ్ యాదవ్, లావుడ్య మంజుల, డీసీసీ అధ్యక్షురాలు ఎల్. ధన్వంతి, వైటీడీఏ సభ్యులు ఎల్. లక్ష్మీనారాయణ నాయక్, ఆర్డీఓ గోపీరాం, మునిసిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

థర్మల్ విద్యుత్‌కు భారీ లక్ష్యం.. రోజుకు 140 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి



సామర్థ్యం 7,180 మెగావాట్లకు పెంపు
వైటీపీఎస్ పూర్తిస్థాయి సామర్థ్యానికి మరో ఆరు నెలలు
తెలంగాణ జెన్ కో సీఎండీ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు సగటున 140 మిలియన్ యూనిట్లకు పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు టీజీ జెన్‌కో సీఎండీ తెలిపారు. 2017లో ప్రారంభమైన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు జాతీయ హరిత ట్రైబ్యునల్ కేసు, పర్యావరణ అనుమతుల జాప్యంతో నిలిచిపోయాయని, 2024 ఫిబ్రవరిలో అనుమతులు రావడంతో పనులు పునఃప్రారంభమయ్యాయని చెప్పారు. మే 7న సవరించిన పర్యావరణ అనుమతి లభించగా, సెప్టెంబర్ 12న రెండో యూనిట్, నవంబర్ 3న తొలి యూనిట్‌ను గ్రిడ్‌కు అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన పనులను మరో ఆరు నెలల్లో పూర్తి చేసి వైటీపీఎస్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. అటవీ భూముల అనుమతుల వల్ల నిలిచిన నీటి సేకరణ, రైల్వే లైన్ పనులకు 13.195 హెక్టార్ల అటవీ భూమి బదలాయింపునకు కేంద్రం 2023 డిసెంబర్‌లో అనుమతి ఇవ్వడంతో అడ్డంకులు తొలగాయని తెలిపారు. బీహెచ్ఈఎల్ కొన్ని పనులు కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని పేర్కొన్నారు. 2025 జనవరిలో వైటీపీఎస్ తొలి 800 మెగావాట్ల యూనిట్, ఆ తర్వాత మరో మూడు 800 మెగావాట్ల యూనిట్లు అందుబాటులోకి రావడంతో టీజీ జెన్‌కో థర్మల్ సామర్థ్యం 2023 డిసెంబర్‌లోని 4,042.5 మెగావాట్ల నుంచి 7,180 మెగావాట్లకు చేరిందన్నారు.

నైనీ, మహానది నుంచి బొగ్గు

సింగరేణి నుంచి బొగ్గు సరఫరా సమస్యలను అధిగమించేందుకు నైనీ గనుల నుంచి రోజూ రెండు రైళ్లతో పాటు మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి నాణ్యమైన బొగ్గును తెప్పించే చర్యలు చేపట్టినట్లు వివరించారు. 2015లో ప్రారంభమైన భద్రాద్రి ప్రాజెక్టులో 2022లో నాలుగు యూనిట్ల వాణిజ్య ఉత్పత్తి మొదలైనా నిర్మాణ, బొగ్గు నిర్వహణ సమస్యలతో ఉత్పత్తి తగ్గిందన్నారు. సమస్యలను అధిగమించి 2025--26లో తొలిసారి సామర్థ్య వినియోగం 80 శాతం దాటిందని తెలిపారు. టీజీ జెన్‌కో రోజువారీ థర్మల్ ఉత్పత్తి 2022--23లో 69.71 మిలియన్ యూనిట్ల నుంచి 2025--26లో 78.88, 2026--27 ప్రారంభంలో 90.23 మిలియన్ యూనిట్లకు

నిమజ్జనానికి.. గణనాథుడిని పడుకోబెట్టి తీసుకెళ్లిన వైనం!

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో జరుగుతున్న గణేశ్ నిమజ్జన వేడుకల్లో పలు ఆసక్తికర దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. తాజాగా గోల్నాకలో ఓ భారీ గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనం కోసం పడుకోబెట్టి తరలించిన ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. నిమజ్జన శోభాయాత్రలో భాగంగా కనిపించిన ఈ దృశ్యం స్థానికులను విస్మయానికి గురిచేసింది.గోల్నాకలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం అత్యంత ఎత్తుగా ఉండటంతో, శోభాయాత్ర సాగే మార్గంలో పలుచోట్ల చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు అడ్డంకిగా మారాయి. విగ్రహాన్ని నిటారుగా తీసుకెళితే విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉందని, తద్వారా విగ్రహానికి నష్టం వాటిల్లుతుందని నిర్వాహకులు భావించారు.

దేశ ఆర్థిక పురోగతికి మన్మోహన్‌సింగ్ నిర్ణయాలే కారణం

కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్

నాడు ప్రధానిగా మన్మోహన్ సంతకంతోనే తెలంగాణ ఆవిర్భావం

దేశ ఆర్థిక పురోగతికి ఆయన నిర్ణయాలే కారణం

ఢిల్లీలో స్మారక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచన

గచ్చిబౌలి విప్రో సర్కిల్‌లో మన్మోహన్ కాంస్య విగ్రహావిష్కరణ



హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

భారత ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్ని మార్చి, దేశ పురోగతికి దోహదపడ్డ మహానుభావుడు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్)అని సీఎం రేవంత్‌రెడ్డి ()కొనియాడారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కల నెర వేరడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారుజాతిరత్నం మన్మోహన్‌సింగ్ అని, ఆయనకు భారతరత్న అవార్డును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'పదవులకే వన్నె తెచ్చిన మౌనముని మన్మోహన్‌సింగ్. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిగా, దశబ్దకా లం ప్రధానమంత్రిగా దేశాన్ని ముందుకు నడిపించారు' అని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విప్రో సర్కిల్ ఆవరణలో ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహాన్ని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. డా. మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని భావితరాలకు గుర్తుచేసేందుకే ఈ ప్రాంతాన్ని విగ్రహ ఏర్పాటుకు ఎంచుకున్నామని చెప్పారు. నేడు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి రంగానికి చోదక శక్తిగా నిలిచిన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఐటీ, ఆర్థిక సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుతున్నాయని చెప్పా రు. 1991లో ప్రధాని పీవీ నరసింహారావు హయాం లో కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ తెచ్చిన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాల ఫలితమే నేటి హైదరాబాద్ ప్రగతి అని సీఎం వివరించారు. మరిన్ని కనుగొనండి

స్మారక ఫలకంపై మన్మోహన్ సంతకం..

తెలంగాణ ఏర్పాటులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని సీఎం ప్రత్యేకంగా స్మరించుకున్నారు. 'తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాడు హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసి స్వాతంత్ర్యం అందిస్తే.. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల స్వరాష్ట్ర కలను నిజం చేసిన ఘనత సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్‌దే.తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ నాడు ప్రధానిగా మన్మోహన్ చేసిన చారిత్రాత్మక సంతకాన్ని ఇక్కడి స్మారక ఫలకంపై ప్రత్యేకంగా పొందుపరిచాం' అని వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో దేశంలో తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు సామాజిక విప్లవాన్ని తెచ్చాయన్నారు. 'రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఇది. దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి గట్టెక్కించి, అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతున్నా.మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం దేశ రాజధాని ఢిల్లీలో స్మారక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్లపై పార్లమెంట్ ఉభయ సభల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు గళమెత్తాలి' అని సీఎం సూచించారు. 'రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా 100 శాతం మంది ఆమోదిస్తారని అనుకోలేం. నా పాలనలో నేను తీసుకునే నిర్ణయాలను 51 శాతం మంది ఆమోదిస్తే, దానిని విజయవంతమైన రాజకీయ సూత్రంగా భావిస్తాను.అయితే, రాజకీయాలకు అతీతంగా నిలిచిన మన్మోహన్ సింగ్ విగ్రహ ఏర్పాటును మాత్రం 100 శాతం ప్రజలు మనస్ఫూర్తిగా ఆమోదిస్తారని భావిస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దూరదృష్టితో నిర్ణయాలు: మంత్రులుతెలంగాణలో నేడు విస్తరించిన ఐటీ, బ్యాంకింగ్, ఆర్థిక రంగాల విప్లవానికి నాడు ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలే మూలకారణమని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయాల్లో దూరదృష్టితో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకుని ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న నాయకుడిగా మన్మోహన్ సింగ్ ఇక్కడి ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు.

ప్రగతి పథంలో నడిపారు: జస్టిస్ ఎన్వీ రమణ

డాక్టర్ మన్మోహన్ సింగ్ కేవలం పరిపాలనాదక్షుడే కాకుండా, రాజకీయాలకు అతీతంగా నైతిక విలువలను కాపాడిన అరుదైన నాయకుడని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ కొనియాడారు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో రాజ్యాంగబద్ధమైన సంస్థలను, ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తూ దేశాన్ని స్థిరమైన ప్రగతి పథంలో నడిపించారని ఆయన గుర్తుచేశారు.

మాటలు తక్కువ.. పని ఎక్కువ: జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

యూపీఏ హయాంలో ప్రజాకేంద్రీకృత చట్టాలు రూపుదిద్దుకోవడంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత స్పష్టంగా కనిపిస్తుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. 'మన్మోహన్‌సింగ్ తక్కువ మాట్లాడి, ఎక్కువ పనిచేసే తత్వంతో దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఆయన నిర్వహించిన బాధ్యతలు భారత చరిత్ర పుటల్లో నిలిచిపోతాయి' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు

కేటీఆర్ కోటను బద్దలు కొడతాం



లక్ష మందితో సిరిసిల్లలో సభ

రాజకీయ మార్పు తథ్యం

ఫిరాయింపులపై కేటీఆర్‌ది ద్వంద్వ వైఖరి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సభ ఏర్పాట్లు, జన సమీకరణపై కాంగ్రెస్ నేతలతో సమావేశం

హాజరైన మంత్రులు అడ్లూరి, తుమ్మల

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు మాజీ మంత్రి కేటీఆర్‌కు లేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ నెల 30న లక్ష మందితో –సిరిసిల్లలో సభ నిర్వహిస్తామని, ఈ సభతో రాజకీయ మార్పు తథ్య మని పేర్కొన్నారు. ఈ నెల 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న సభ ఏర్పాట్లు, జన సమీకరణపై శనివారం సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు.జాతీయ కాంగ్రెస్మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 2014లో కాంగ్రెస్ పార్టీ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే, వారిలో 13 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. అలాంటి కేటీఆర్ ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల గురిం చి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గంలో నాయకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పలువురు కేటీఆర్ నాయకత్వంతో విభేదించి తిరిగి కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ముంపు గ్రామాల ప్రజలకి చ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఇతర నేతలు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.వేములవాడ నియోజకవర్గ పోరాట స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీ కరించాలని సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో యువరాజుగా పిలవబడే కేటీఆర్ కోటను బద్దలు కొట్టి సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 1989 నుంచి సిరిసిల్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవకపోయినా కార్యకర్తలు పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారని తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేయాలి..

ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించారు.ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాను న్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులు

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. రూ.3,160 పతనమైన బంగారం

అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలతో తగ్గుదల

హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,680

కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరిక

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

దేశీయ మార్కెట్‌లో పసిడి ధరలు గత వారం రోజులుగా క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన వారం రోజుల్లోనే 10 గ్రాముల బంగారం ధరపై ఏకంగా రూ.3,160 మేర తగ్గుదల నమోదైంది. పసిడితో పాటు వెండి ధరలు సైతం ఇదే బాటలో పయనిస్తున్నాయి.అంతర్జాతీయ పరిణామాలు పసిడి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచవచ్చనే అంచనాలు బలపడటంతో పాటు, యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడి పెరగడం వంటి కారణాలతో పెట్టుబడిదారులు బంగారం నుంచి వైదొలుగుతున్నారు. దీనికి తోడు దేశీయంగానూ డిమాండ్ కొంత మందగించడంతో ధరలు దిగివచ్చాయి. ఆదివారం ఉదయం నాటికి హైదరాబాద్ బులియన్

హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు..



హైదరాబాద్ జీపీఓ హోదా తగ్గింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రానికి ఒవైసీ లేఖ

జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి 'బీ'కి మార్చడాన్ని వ్యతిరేకించిన హైదరాబాద్ ఎంపీ

ఇది వందేళ్ల చారిత్రక సంస్థ అని, పనిభారం అధికమని లేఖలో వెల్లడి

తెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో ఇక్కడే ఉందని గుర్తు చేసిన అసద్

కేంద్ర మంత్రులు పెమ్మసాని, సింధియా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగరానికి చారిత్రక వారసత్వంగా ఉన్న హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) హోదాను తగ్గించాలన్న ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తున్నట్లు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు ఆయన శనివారం లేఖ రాశారు.హైదరాబాద్ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు, హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలని ఇటీవల వచ్చిన ప్రతిపాదన సరికాదంటూ ఒవైసీ తన లేఖలో ప్రస్తావించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ సంస్థ హోదాను తగ్గించడం అన్యాయమని, ఏకపక్ష నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. జీపీఓ ఉద్యోగుల నుంచి తనకు అందిన వినతిపత్రాన్ని కూడా ఈ లేఖకు జతపరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జీపీఓ ప్రాముఖ్యతను ఒవైసీ వివరించారు. "హైదరాబాద్ జీపీఓ అత్యధిక పనిభారం కలిగిన ముఖ్యమైన సంస్థ. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మొత్తం మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓ వాటా గణనీయంగా ఉంది. దీని డెలివరీ పరిధి కూడా నిరంతరం విస్తరిస్తోంది. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో (తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్ర పరిశోధన) ఇక్కడే ఉంది" అని ఆయన పేర్కొన్నారు.తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ చారిత్రక సంస్థకు మహానగరంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, లక్షలాది మందికి తపాలా సేవలు అందిస్తోందని ఒవైసీ గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలను, సంస్థ వారసత్వ గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీపీఓ హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని

తెలంగాణలో టెట్ ఫలితాలు విడుదల.. 70.07 శాతం ఉత్తీర్ణత



టీజీటెట్ ఇన్-సర్వీస్-2026 ఫలితాలు విడుదల

22,477 మందిలో 15,749 మంది అర్హత

పేపర్-1లో 68.76 శాతం మంది పాస్

గణితం, సైన్స్‌లో 73.60 శాతం ఉత్తీర్ణత


సోషల్ స్టడీస్‌లో 67 శాతం మంది అర్హత

హైదరాబాద్,సెప్టెంబర్26,,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్-ఇన్‌సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ చైర్‌పర్సన్ శనివారం ఫలితాలను విడుదల చేశారు.జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది.పేపర్-1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు.పేపర్-2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు.పేపర్-2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67%) అర్హత సాధించారు.అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం.. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

భారీ వర్షాలు, వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం పంపిణీకి ఆదేశం
ప్రకాశం బ్యారేజీకి ఎగువ, దిగువన కొత్త బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదనలు
తాజా వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాల్లోకి 21 టీఎంసీల అదనపు నీరు
రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గుదల



అమరావతి,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)

గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, వేటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందించాలని ఆదేశించారు. అదే సమయంలో కృష్ణా నదిపై రెండు కొత్త బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు.శనివారం జరిగిన ఈ సమీక్షలో అధికారులు రాష్ట్రంలోని తాజా పరిస్థితిని సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలో నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయని, పలుచోట్ల నివాస ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయని తెలిపారు. సహాయక చర్యలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి, ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. ఐదు రోజులుగా సముద్రంలోకి వెళ్లలేని మత్స్యకారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని, తక్షణమే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

కృష్ణాపై కొత్త బ్యారేజీలు.. నీటి భద్రతపై దృష్టి

ఈ సందర్భంగా స్థానికంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పెరుగుతోందని అధికారులు తెలపగా, ఆ నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే మార్గాలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పులిచింతల–ప్రకాశం బ్యారేజీ మధ్య ఒకటి, ప్రకాశం బ్యారేజీకి దిగువన మరొకటి చొప్పున రెండు కొత్త బ్యారేజీల నిర్మాణం అవసరమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే, హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించే పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులకు సూచించారు.

నిండిన జలాశయాలు.. తగ్గిన వర్షపాతం లోటు

తాజా వర్షాల వల్ల రాష్ట్రంలోని 29 ప్రధాన రిజర్వాయర్లలోకి భారీగా నీరు వచ్చి చేరినట్లు ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. సెప్టెంబర్ 23 నాటికి 101 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, కేవలం మూడు రోజుల్లో 21 టీఎంసీలు పెరిగి 122 టీఎంసీలకు చేరిందని తెలిపారు. ఒక్క ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల్లోనే సుమారు 5 టీఎంసీల నీరు అదనంగా చేరిందని వివరించారు. ఈ వర్షాల వల్ల రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు తెలిపారు.గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రవాహం 1.20 లక్షల క్యూసెక్కుల నుంచి 3.50 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. వంశధారపై గోట్టా బ్యారేజీకి, నాగావళిపై నారాయణపురం ఆనకట్టకు కూడా ఇన్‌ఫ్లో రికార్డు స్థాయిలో పెరిగింది. పెరిగిన ప్రవాహాలను సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లతో పాటు చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని సీఎం ఆదేశించారు. వరద తగ్గుముఖం పట్టినా, ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం'..



ఈ నెల 30న విజయవాడలో ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ
24,057 కుటుంబాలకు సంపూర్ణ యాజమాన్య హక్కులు
రూ.9800 కోట్ల విలువైన భూములపై పేదలకు అధికారం
దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం
8 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు ప్రయోజనం

అమరావతి,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)

పేదలకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా నగరవాసులను వేధిస్తున్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు వేసింది. విశాఖపట్నంలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమ స్ఫూర్తితో, ఇప్పుడు విజయవాడలో భారీ ఎత్తున ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీకి సిద్ధమైంది. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 24,057 కుటుంబాలకు సంపూర్ణ హక్కులతో కూడిన పట్టాలను అందించనున్నారు.విజయవాడలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన అజెండాగా మారుతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ చరమగీతం పాడుతోంది. దశాబ్దాల క్రితం అందించిన ఎన్టీఆర్ పట్టాలకు చట్టబద్ధత కల్పిస్తూ, వాటిపై లబ్ధిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను కట్టబెడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు రూ. 9,800 కోట్ల విలువైన 617 ఎకరాల భూమిపై పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధికారం లభించనుంది. దీనివల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ. 40 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది. ముఖ్యంగా, విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కొండలపై ఇళ్లు నిర్మించుకున్న వారి చిరకాల స్వప్నం ఈ కార్యక్రమంతో నెరవేరబోతోంది. తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కొండ ప్రాంత నివాసితులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు.ఇటీవల జరిగిన జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలోనూ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం వేగంగా స్పందించి, ఇప్పుడు 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తోంది. క్రమబద్ధీకరణ చేస్తున్న భూముల మార్కెట్ విలువ దాదాపు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా.ఈ పట్టాల పంపిణీ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు, కృష్ణా జిల్లాలోని గన్నవరం సహా మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీలు 12,093, ఓసీలు 6,130, ఎస్సీలు 4,546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలు ఈ పథకం

ఏపీలోని ఎఫ్‌సీవీ పాగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత

ఒక్కో బ్యారన్‌కు రూ. 50,000 చొప్పున వడ్డీలేని రుణం మంజూరు
రాష్ట్రవ్యాప్తంగా 44,000 మంది రైతులకు ప్రయోజనం
రూ. 220 కోట్ల నిధులు.. నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ

అమరావతి,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్లూ-క్యూర్డ్ వర్జీనియా (ఎఫ్‌సీవీ) పొగాకు రైతులకు ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మారుతున్న ప్రపంచ మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు సకాలంలో ఆర్థిక చేయూత అందించే లక్ష్యంతో, ఒక్కో బ్యారన్‌కు రూ. 50,000 చొప్పున వడ్డీలేని రుణాన్ని ఒకే దఫాలో అందించేందుకు శుక్రవారం ఆమోదం తెలిపింది.'వడ్డీలేని వర్కింగ్ క్యాపిటల్ సహాయ పథకం' కింద ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 44,000 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం కేంద్రం దాదాపు రూ. 220 కోట్లను కేటాయించింది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.ఈ తక్షణ ఆర్థిక సాయం ద్వారా రైతులు తమ కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు, సంస్థాగత రుణాలను చెల్లించడానికి, రాబోయే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు వంటి వాటిని కొనుగోలు చేయడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ప్రైవేట్ అప్పులపై రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం కూడా ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఆంధ్రప్రదేశ్‌లోని నల్ల రేగడి, దక్షిణ తేలికపాటి నేలల్లో పండించే ఎఫ్‌సీవీ పొగాకుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

హిందువులంటే జగన్‌కు గిట్టదు..



ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ విగ్రహం ఘటనపై దీపక్ రెడ్డి ఆగ్రహం
హిందువులంటే జగన్‌కు పడదనేందుకే ఈ ఘటనే నిదర్శనమని వ్యాఖ్యలు
శుభసూచకమైన పసుపు రంగు అంటే వైసీపీకి గిట్టదని విమర్శ
గతంలో 300 ఆలయాలపై దాడులు జరిగాయన్న దీపక్ రెడ్డి
వైసీపీ తీరు మార్చుకోకపోతే మనుగడ కష్టమని హెచ్చరిక

అమరావతి,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)

వైసీపీ అధినేత జగన్ కు హిందువులన్నా, హిందూ సంప్రదాయాలన్నా గిట్టదని, అందుకే ప్రకాశం జిల్లాలో వైఎస్సార్ విగ్రహంపై పసుపు రంగు పడిందంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఉమామహేశ్వరపురంలో వైఎస్సార్ విగ్రహంపై పసుపు పడిందనే నెపంతో, ఒక టీడీపీ నాయకుడిని బెదిరించి, బలవంతంగా విగ్రహాన్ని నీటితో కడిగించి, దాన్ని వీడియో తీసి వైసీపీ నేతలు రాక్షసానందం పొందారని ఆయన మండిపడ్డారు."హిందువులు శుభకార్యాలకు ప్రతీకగా భావించే పసుపు రంగు అంటే వైసీపీ నాయకులకు ఎందుకంత కోపం? విగ్రహంపై పసుపు పడితే, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి గానీ, దారికాచి ఒక వ్యక్తిని బెదిరించి ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణం. ఇది కేవలం ఒక టీడీపీ నాయకుడిపై జరిగిన దాడి కాదు, యావత్ హిందూ సమాజంపై జరిగిన దాడిగా పరిగణించాలి" అని దీపక్ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతల ఇలాంటి దౌర్జన్యపూరిత ప్రవర్తనను చూసే 2024 ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఘోరంగా ఓడించారని, అయినా వారిలో మార్పు రాలేదని విమర్శించారు. భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగిస్తే పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు.

వైసీపీ హయాంలో ఆలయాలపై దాడులు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే అనేక సంఘటనలు జరిగాయని దీపక్ రెడ్డి గుర్తుచేశారు. "శ్రీశైలం నుంచి రామతీర్థం వరకు దాదాపు 300 దేవాలయాలపై దాడులు జరిగాయి. అంతర్వేది రథం దగ్ధం నుంచి రామతీర్థంలో రాముడి విగ్రహ శిరస్సు ఖండన వరకు ఎన్నో దుశ్చర్యలకు పాల్పడ్డారు. అయినా బాధ్యులైన ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. అప్పటి మంత్రి కొడాలి నాని సైతం విగ్రహాల ధ్వంసంపై బాధ్యతారహితంగా మాట్లాడారు" అని దుయ్యబట్టారు.తిరుమల పవిత్రతను సైతం మంటగలిపారని దీపక్ రెడ్డి ఆరోపించారు. బస్సు టికెట్ల వెనుక అన్యమత ప్రచార వాక్యాలు, టీటీడీ వెబ్‌సైట్‌లో అశ్లీల చిత్రాలు, అధిక ధరలతో భక్తులను దేవుడికి దూరం చేసే కుట్ర చేశారని విమర్శించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని జగన్ చిన్నదిగా అభివర్ణించడం, వైవీ సుబ్బారెడ్డి భార్య ఆధ్వర్యంలో 'జగన్మోహక రక్షక' అంటూ అన్యమత ప్రార్థనలు చేయించడం వంటి ఘటనలు హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని అన్నారు. వైసీపీ

ఇంధన నిర్వహణ అద్భుతం.. అదానీ సెంటర్‌పై లోకేశ్ ట్వీట్

అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఎనర్జీ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేశ్
రియల్ టైంలో విద్యుత్ ఉత్పత్తిని పర్యవేక్షిస్తున్న తీరు పరిశీలన
పర్యటన వివరాలను ఎక్స్ ఖాతాలో పంచుకున్న లోకేశ్

అమరావతి,సెప్టెంబర్26(సామాన్యుడి అస్త్రం)


ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా అదానీ గ్రూప్‌కు చెందిన అత్యాధునిక ఎనర్జీ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన విశేషాలను ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు.అదానీ గ్రూప్ తమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా రియల్ టైమ్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్న తీరును లోకేశ్ పరిశీలించారు. ఈ విధానం వల్ల మెరుగైన పనితీరును సాధించవచ్చని, సత్వర నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుందని, అలాగే సాంకేతిక అంతరాయాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు."భారీ ఇంధన మౌలిక సదుపాయాల నిర్వహణలో సాంకేతికతను, డేటాను వినియోగిస్తున్న విధానం ఎంతో ఆసక్తికరంగా ఉంది. అహ్మదాబాద్ పర్యటనలో ఈ సెంటర్‌ను సందర్శించడం మంచి అనుభవం" అని లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఆతిథ్యం ఇచ్చిన మిత్రుడు కరణ్



మినీ స్ట్రోక్.. ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు

మాట్లాడటంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లలో అకస్మాత్తుగా బలహీనత, కొద్దిసేపు చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపించి... కొన్ని నిమిషాల్లో తగ్గిపోతే వాటిని చిన్న సమస్యగా తీసుకోవద్దు. ఇవి మినీ స్ట్రోక్ లేదా ట్రాన్సియెంట్ ఇస్కీమిక్ అటాక్ (ఠIూA) సంకేతాలు కావచ్చు. ఇది భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన స్ట్రోక్‌కు ముందస్తు హెచ్చరికగా భావిస్తారు.

మినీ స్ట్రోక్ అంటే ఏమిటి?మెదడులోని ఒక భాగానికి కొద్దిసేపు రక్తప్రసరణ తగ్గిపోవడం లేదా ఆగిపోవడం వల్ల మినీ స్ట్రోక్ వస్తుంది. లక్షణాలు కొన్ని నిమిషాలు లేదా గంటలోపే తగ్గిపోయినా, ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందని భావించకూడదు. సరైన చికిత్స తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్ద స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.



మినీ స్ట్రోక్ లక్షణాలు

ముఖం ఒకవైపు వాలిపోవడం
ఒక చేయి లేదా కాలు బలహీనంగా అనిపించడం లేదా స్పర్శ తగ్గిపోవడం
మాట్లాడటంలో లేదా ఇతరులు చెప్పేది అర్థం చేసుకోవడంలో ఇబ్బంది
ఒకటి లేదా రెండు కళ్లలో చూపు మసకబారడం లేదా తగ్గిపోవడం
అకస్మాత్తుగా తలతిరగడం, సమతుల్యత కోల్పోవడం
కారణం లేకుండా తీవ్రమైన తలనొప్పి
ఈ లక్షణాలు కొద్దిసేపటికే తగ్గిపోయినా వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి.

ఎవరికి ప్రమాదం ఎక్కువ?

అధిక రక్తపోటు ఉన్నవారు
మధుమేహం ఉన్నవారు
అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు
ధూమపానం చేసేవారు
ఊబకాయంతో బాధపడేవారు
గుండె జబ్బులు ఉన్నవారు
55 సంవత్సరాలు పైబడినవారు
కుటుంబంలో స్ట్రోక్ చరిత్ర ఉన్నవారు

స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం విలువైనది. లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి చేరుకుంటే మెదడుకు కలిగే నష్టాన్ని తగ్గించే చికిత్స అందించే అవకాశం ఉంటుంది.

మినీ స్ట్రోక్‌ను ఎలా నివారించాలి?

రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.
రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి.
ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి.
వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి.
మినీ స్ట్రోక్ వచ్చిన అనుమానం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

అధిక బరువు.. అనర్థాలకు నెలవు




అధిక బరువు అనేక అనర్థాలకు దారితీస్తుంది. దాదాపు 19 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ విషయాన్ని తాజా అధ్యయనం ఒకటి బయటపెట్టింది. 'నేచర్ మెటబాలిజం' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం.. ఊబకాయ బాధితులను గట్టిగా హెచ్చరిస్తున్నది. ఇందులో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని 15 లక్షలకు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. లుకేమియా, బ్లాడర్ క్యాన్సర్, గ్లియోమా వంటి కొత్త రకాల క్యాన్సర్లతో స్థూలకాయానికి ఉన్న లింకులను గుర్తించారు. అలాగే, ఈ క్యాన్సర్ల ప్రభావం లింగభేదం, వారు నివసించే ప్రాంతాన్ని బట్టి మారుతుందని కూడా కనుగొన్నారు. కాబట్టి, శరీరంలో అదనపు కొవ్వు. కేవలం అందానికి సంబంధించింది మాత్రమే కాదనీ, అంతకు మించిన తీవ్రమైన ఆరోగ్య సమస్యకు దారితీస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.అదనపు కొవ్వు శరీరంలో ఒక క్రియాశీల అవయవంలా పనిచేస్తుంది. ఇన్‌ఫ్లమేటరీని కలిగించే రసాయనాలను విడుదల చేస్తుంది. హార్మోన్ల స్థాయులను మారుస్తుంది. ఇన్సులిన్ జీవక్రియను ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులన్నీ కాలక్రమేణా శరీరంలో క్యాన్సర్ పెరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత వచ్చే హార్మోన్ల మార్పులు ఇందులో కీలక పాత్ర పోషిస్తాయట. మెనోపాజ్ తర్వాత, శరీరంలోని కొవ్వు కణజాలమే ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తికి ప్రధాన వనరుగా మారుతుంది.ఇది రొమ్ము, అండాశయ క్యాన్సర్ల వంటి హార్మోన్-సెన్సిటివ్ క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని వారు వెల్లడించారు. అందుకే, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి మంచి జీవనశైలిని అలవర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతోపాటు లీన్ ప్రొటీన్లు ఎక్కువగా ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని అంటున్నారు. రెగ్యులర్ వ్యాయామం, అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర పానీయాలను పరిమితం చేయడం, పొగాకు అలవాట్లకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇలా, జీవనశైలిలో చేసుకునే చిన్నపాటి మార్పులు కూడా దీర్ఘకాలంలో ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నారు. మంచి జీవనశైలితో జీవక్రియల ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాబట్టి, స్థూలకాయం తీవ్రంగా మారే వరకు వేచి చూడకూడదని సూచిస్తున్నారు.

గుండె జబ్బుల ప్రమాదం ఏ మేర ఉందో తెలిపే కొలత.. ఇంట్లోనే ఇలా చెక్ చేయండి..

గుండె జబ్బులు ఒక్కసారిగా వచ్చే సమస్యలు కావు. జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీరంలో కొవ్వు పేరుకుపోవడం వంటి అంశాల ప్రభావంతో అవి నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. చాలా సందర్భాల్లో లక్షణాలు కనిపించేలోపే ప్రమాదం పెరిగిపోతుంది. అయితే ఇంట్లోనే సులభంగా చేసే ఒక కొలత ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ పరీక్షకు ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఒక సాధారణ కొలత టేప్ ఉంటే సరిపోతుంది. ఇందులో నడుము చుట్టుకొలత ను ఎత్తుతో పోల్చి చూడాలి. సాధారణంగా నడుము చుట్టుకొలత, వ్యక్తి ఎత్తులో సగం కంటే తక్కువగా ఉండాలి. ఒకవేళ అది ఎత్తులో సగానికి మించి ఉంటే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఎలా కొలవాలి..



ఈ కొలతకు ముఖ్యమైన కారణం నడుము భాగంలో పేరుకుపోయే అంతర్గత కొవ్వు (విస్సరల్ ఫ్యాట్). ఇది చర్మం కింద ఉండే సాధారణ కొవ్వుతో పోలిస్తే శరీరంలో ఎక్కువ హానికర ప్రభావం చూపుతుంది. ఈ కొవ్వు శరీరంలో వాపులను పెంచే రసాయనాలను విడుదల చేస్తూ గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. పొట్ట భాగంలో అధిక కొవ్వు ఉన్నవారిలో గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఈ పరీక్షను చేయడానికి ముందుగా పొట్టను లోపలికి లాగకుండా సహజంగా శ్వాస విడిచిన తర్వాత బొడ్డు ఉన్న స్థాయిలో నడుము చుట్టుకొలతను కొలవాలి. అనంతరం ఎత్తును కొలిచి, నడుము కొలతను ఎత్తుతో భాగించాలి. ఈ నిష్పత్తి 0.5 కంటే ఎక్కువగా వస్తే గుండె ఆరోగ్యంపై మరింత జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందని భావించాలి. అలాంటి పరిస్థితిలో వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..

అయితే ఈ ఒక్క పరీక్షతోనే గుండె జబ్బు ఉందని నిర్ధారించలేమని, ఇది కేవలం ప్రారంభ స్థాయి ప్రమాద సూచిక మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ గుండె ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఇది సులభమైన మొదటి అడుగుగా ఉపయోగపడుతుంది. ప్రమాదాన్ని ముందుగానే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, సరైన చికిత్స ప్రారంభించడం ద్వారా భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వారు సూచిస్తున్నారు.


రోజూ తగినంత నిద్ర పోతున్నప్పటికీ అలసటగా అనిపిస్తుందా..

తగినంత నిద్రపోయినా ఉదయం లేవగానే అలసటగా అనిపించడం, రోజంతా నీరసంగా ఉండటం చాలామంది బిజీ జీవనశైలికి సంబంధించిన సాధారణ సమస్యగా భావిస్తుంటారు. అయితే ఇలాంటి అలసట తరచూ కొనసాగితే అది శరీరంలో హార్మోన్ల అసమతుల్యతకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా థైరాయిడ్ పనితీరు మందగించడం లేదా కార్టిసోల్ హార్మోన్ స్థాయిల్లో మార్పులు శరీర శక్తిని నెమ్మదిగా తగ్గిస్తాయని చెబుతున్నారు. సాధారణంగా హార్మోన్లు శరీరంలోని జీవక్రియలు, నిద్ర, ఆకలి, భావోద్వేగాలు, శక్తి ఉత్పత్తి వంటి కీలక ప్రక్రియలను నియంత్రిస్తాయి. ఇవి సమతుల్యంలో ఉన్నప్పుడే శరీరం సక్రమంగా పనిచేస్తుంది. కానీ హార్మోన్లలో మార్పులు చోటుచేసుకుంటే తగినంత విశ్రాంతి తీసుకున్నా అలసట తగ్గకుండా రోజంతా నీరసంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది.

థైరాయిడ్ సమస్యలు ఉంటే..

నిరంతర అలసటకు అత్యంత సాధారణ కారణాల్లో ఒకటి హైపోథైరాయిడిజం లేదా థైరాయిడ్ గ్రంథి తక్కువగా పనిచేయడం. థైరాయిడ్ శరీర జీవక్రియలను నియంత్రించే ప్రధాన గ్రంథి. దీని హార్మోన్లు తగ్గిపోతే జీవక్రియ మందగించి అసాధారణ అలసట, మందకొడితనం, ఏకాగ్రత లోపం, బరువు పెరగడం, చలిని ఎక్కువగా అనుభవించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

యోగా చేస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుందా?



క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరంతో పాటు మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గి, కణాల పనితీరు మెరుగుపడటంతో వృద్ధాప్య ప్రభావం నెమ్మదిస్తుంది. దీంతో ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించే అవకాశం పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలపడుతుంది. దీంతో కణాలకు నష్టం కలిగించే ఆక్సిడేటివ్ ఒత్తిడి తగ్గుతుంది. అలాగే శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచే కొన్ని రసాయనాల స్థాయిలు తగ్గుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ కూడా తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

మెదడు, జ్ఞాపకశక్తికి మేలు

ఎక్కువకాలం యోగా చేసే వారి మెదడులో జ్ఞాపకశక్తి, ఆలోచన, నిర్ణయాలు తీసుకునే భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయి. అలాగే మెదడు కణాల పెరుగుదలకు ఉపయోగపడే దీనచీఖీ అనే ప్రొటీన్ స్థాయిలు కూడా పెరుగుతాయి.

బలం, సమతుల్యత

యోగా వల్ల కండరాలు బలపడతాయి. వెన్నెముక, తుంటి భాగాల చలనం మెరుగుపడుతుంది. సమతుల్యత పెరగడం వల్ల వృద్ధుల్లో పడిపోవడం వంటి ప్రమాదాలు తగ్గుతాయి. ఎముకల బలం కూడా మెరుగుపడి ఆస్టియోపొరోసిస్ ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది.

గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ


యోగా చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే ఇన్సులిన్ పనితీరు మెరుగై టైప్-2 మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండేందుకు సహాయపడుతుంది.

వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

యోగా అందరికీ మంచిదే అయినప్పటికీ, వృద్ధులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గుండె సమస్యలు, ఆర్థరైటిస్ లేదా కీళ్ల మార్పిడి చేసినవారు కొన్ని ఆసనాలను చేయకూడదు. తలను కిందికి వంచే ఆసనాలు లేదా ఎక్కువసేపు మోకాళ్లపై కూర్చునే భంగిమలను నివారించడం మంచిది. కుర్చీలో కూర్చుని లేదా అవసరమైన సహాయక పరికరాలతో యోగా చేయవచ్చు. వృద్ధులు యోగా ప్రారంభించే ముందు తప్పనిసరిగా వైద్యులని సంప్రదించడం మంచిది.


గంటల తరబడి కూర్చొని పని చేస్తున్నారా- 'సైలెంట్ కిల్లర్' ..!!

కాలం మారింది. డిజిటల్ యుగం నడుస్తోంది. వర్క్ ఫ్రం హోం.. కంప్యూటర్ల ముందే అంతా పని పూర్తి చేయాల్సి వస్తోంది. షిఫ్టుల పేరుతో గంటల తరబడి కూర్చొని చేసే పని ఎక్కువగా ఉంది. ఆఫీసు పనులైనా, ఆన్‌లైన్ చదువులైనా గంటల తరబడి కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌ల ముందు కూర్చోవడం కామన్ గా మారిపోయింది. ఇది 'సైలెంట్ కిల్లర్' గా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగమే అయినా.. కంటిన్యూగా కూర్చోవటం సరి కాదని చెబుతున్నారు. దీని కారణంగా వచ్చే సమస్యల పైన హెచ్చరిస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు.కదలకుండా ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల శరీరానికి హాని కలుగుతుంది. కండరాలు బలహీనపడ తాయి, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో నడుము నొప్పి, రక్త ప్రసరణ సరిగా జరగక చేతులు, కాళ్లలో వాపు కూడా రావచ్చు. ఇదే కాకుండా మరి కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వెన్నెముకపై ఒత్తిడి పెరిగి తీవ్రమైన వెన్ను, నడుము నొప్పికి కారణంగా మారుతోంది. కాళ్లు, చేతుల్లో రక్త ప్రవాహం మందగించి తిమ్మిర్లు లేదా వాపులు కనిపిస్తాయి. కేలరీలు సరిగ్గా బర్న్ అవ్వవు, దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎక్కువ సేపు కూర్చోవడం కారణంగా కండరాలు పటుత్వాన్ని కోల్పోతాయి. అదే విధంగా స్క్రీన్ల వైపు నిరంతరం చూడటం వల్ల చూపు మందగించడం, మానసిక ఒత్తిడికి, చిరాకుకు కూడా కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.నిపుణుల సూచనలు అదే విధంగా బరువు పెరగడం, గుండె సమస్యలు, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని సూచిస్తున్నారు. అంతే కాదు.. ఇలా కంటిన్యూగా కూర్చొనే వారిలో జీవక్రియ మందగించడం వల్ల కేలరీలు సరిగ్గా ఖర్చు కావు. ఎప్పుడూ స్క్రీన్‌ను చూస్తూ ఉండడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు. ఇది మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి అలసట, చంచలత్వం, పనిపై దృష్టి తగ్గడం వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే, ఇలా కూర్చొని పని చేసే వారిలో కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులో ప్రధానంగా వెన్ను నొప్పి, కళ్లు మండటం, అలసట, చేతులు, కాళ్లలో వాపు లేదా నొప్పి, శక్తి లేకపోవడం, నిద్ర సరిగా రాకపోవడం, బరువు పెరగడం, కండరాల బలహీనత వంటి ఉన్నాయి. కూర్చొని పని చేసే వారు కనీసం ప్రతి గంటకు ఒకసారి లేచి విరామం తీసుకోవాలి. కొద్దిసేపు నడక..స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయటం ద్వారా కొంత రిలీఫ్ ఉంటుంది. సమతుల్య ఆహారం తీసుకుని, ఎక్కువగా నీరు తాగాలి. చిన్నపాటి కదలికల ద్వారా సమస్యలు రాకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు.



రెండు రోజుల్లోనే రూ.114 కోట్లు..

‘ది ప్యారడైజ్’ జోరు



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం ‘ది ప్యారడైజ్’ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే మంచి వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమా.. కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.114 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి కొత్త మైలురాయిని అందుకుంది.

నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు స్పందన

‘దసరా’ తర్వాత నాని--శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన రెండో సినిమా కావడంతో ‘ది ప్యారడైజ్’పై ముందుగానే ఆసక్తి నెలకొంది. సినిమాలో నాని మాస్ లుక్, నటనకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి స్పందన లభిస్తున్నట్లు చిత్రబృందం పేర్కొంటోంది. పలు ప్రాంతాల్లో ప్రదర్శనలు హౌస్‌ఫుల్‌గా కొనసాగుతున్నట్లు చెబుతోంది.

అనిరుధ్ సంగీతానికి ప్రత్యేక ఆదరణ

సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్ సన్నివేశాలకు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని పేర్కొంటున్నాయి. విడుదలైన రెండు రోజుల్లోనే రూ.114 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్త వసూళ్లు రావడంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తోంది.

మరిన్ని మైలురాళ్లపై కన్ను

ప్రస్తుతం ‘ది ప్యారడైజ్’కు లభిస్తున్న స్పందన కొనసాగితే రాబోయే రోజుల్లో మరిన్ని వసూళ్ల మైలురాళ్లను అందుకునే అవకాశం ఉందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. వారాంతం ముగిసే సమయానికి సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. నాని--శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ మరోసారి బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపిస్తోందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



‘కల్కి 2’ షూటింగ్‌కు రంగం సిద్ధం

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’, ‘ఫౌజీ’ చిత్రాలతో బిజీగా ఉన్నప్పటికీ.. ‘కల్కి 2898 ఏడీ’ సీక్వెల్ ‘కల్కి 2’పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల నుంచి ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ వేగం పుంజుకోనున్నట్లు సమాచారం.

కీలక నటీనటులతో భారీ షెడ్యూల్

కొత్త షెడ్యూల్‌లో ప్రభాస్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె తదితర కీలక నటీనటులు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. తొలి భాగం ముగింపులో ఇచ్చిన భారీ హైప్‌కు కొనసాగింపుగా రెండో భాగంలో కథ మరింత ఆసక్తికరంగా ఉండబోతుందని అభిమానులు భావిస్తున్నారు.

2027 ప్రథమార్ధంలో షూటింగ్ పూర్తి?

2024లో విడుదలైన ‘కల్కి 2898 ఏడీ’ ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు నాగ్ అశ్విన్ రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. అధునాతన దృశ్య ప్రభావాలు, భారీ నిర్మాణ విలువలతో రూపొందనున్న ఈ చిత్ర షూటింగ్‌ను 2027 ప్రథమార్ధంలో పూర్తి చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

టైగర్ పాండియన్ రీఎంట్రీ!

బాక్సాఫీస్ బద్దలేనా?

సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఆయన సినిమా వస్తుందంటే చాలు.. భాషతో సంబంధం లేకుండా అభిమానుల్లో భారీ హైప్ మొదలవుతుంది. ఇప్పుడు అదే అంచనాలను మరింత పెంచుతూ ‘జైలర్ 2’ థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. 2023లో వచ్చిన ‘జైలర్’ రజనీకాంత్ కెరీర్‌లోనే ప్రత్యేకమైన సినిమాగా నిలిచింది. నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. దీంతో సీక్వెల్‌పై సహజంగానే అంచనాలు పెరిగాయి. ముత్తువేల్ పాండియన్‌గా రజనీకాంత్‌ను మరోసారి తెరపై చూడబోతుండటమే ‘జైలర్ 2’కు ప్రధాన ఆకర్షణ. ఈసారి కథ, యాక్షన్, పాత్రల పరిధి మరింత విస్తరించేలా కనిపిస్తోంది.





కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్‌తో క్రికెట్‌కు క్రేజ్ తగ్గదు: సెహ్వాగ్



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికినంత మాత్రాన అభిమానుల్లో క్రికెట్‌పై ఆసక్తి తగ్గదని భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నారు. ఏ ఒక్క ఆటగాడిపైనా క్రికెట్ ఆధారపడి ఉండదని, ఆటగాళ్ల కంటే ఆటే గొప్పదని స్పష్టం చేశారు.

గతంలోనూ ఇలాంటి మాటలే..

కోహ్లీ, రోహిత్ రిటైర్ కావడంతో అభిమానులు క్రికెట్ చూడటం తగ్గిస్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయని, ఇలాంటి మాటలే గతంలో సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్ రిటైర్ అయిన సమయంలోనూ వచ్చాయని సెహ్వాగ్ గుర్తుచేశారు. అయితే ఆ దిగ్గజాల తర్వాత కూడా అభిమానులు క్రికెట్‌ను చూడటం కొనసాగించారని చెప్పారు.

ఆటగాళ్లు మారినా.. క్రికెట్ కొనసాగుతుంది


తాను రిటైర్ అయిన తర్వాత కూడా కొందరు అభిమానులు “మీరు ఆడటం మానేశాక మేము క్రికెట్ చూడటం మానేశాం” అని చెప్పేవారని సెహ్వాగ్ తెలిపారు. అయితే అలాంటి వారు పూర్తిగా క్రికెట్‌కు దూరమయ్యారని తాను భావించలేదన్నారు. ఏదో ఒక రూపంలో మ్యాచ్‌లను చూస్తూనే ఉంటారని పేర్కొన్నారు. “కేవలం క్రికెటర్ల వల్లే క్రికెట్ కొనసాగుతుంటే.. అది ఎప్పుడో ఆగిపోయేది” అని తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

మొబైల్‌తో పెరిగిన వీక్షకులు

గతంతో పోలిస్తే ప్రస్తుతం క్రికెట్ చూసే వారి సంఖ్య మరింత పెరిగిందని సెహ్వాగ్ అభిప్రాయపడ్డారు. గతంలో మ్యాచ్‌లు ప్రధానంగా టెలివిజన్‌లో మాత్రమే అందుబాటులో ఉండేవని, ఇప్పుడు మొబైల్ ఫోన్లలోనూ మ్యాచ్‌లను సులభంగా వీక్షించే అవకాశం ఉండటంతో క్రికెట్ మరింత మందికి చేరువైందని వివరించారు.

ఏషియన్ గేమ్స్‌లో

సింధు జోరు



ఏషియన్ గేమ్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు దూసుకెళుతోంది. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన చియు పిన్-చియాన్‌పై 21-19, 21-14 తేడాతో విజయం సాధించింది. దీంతో రౌండ్-16 (ప్రీక్వార్టర్ ఫైనల్) లోకి ప్రవేశించింది.తొలి గేమ్‌లో సింధుకు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. బ్రేక్ సమయానికి ఆమె 10-11తో వెనుకబడింది. ఆ తర్వాత పుంజుకున్న సింధు ఆధిక్యంలోకి వచ్చింది. రెండు గేమ్ పాయింట్లను చేజార్చుకున్నప్పటికీ.. మూడో గేమ్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గేమ్‌ను 21-19తో సొంతం చేసుకుంది.రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా ఆడింది.

2027 ప్రపంచకప్‌దే చివరిది..

కోహ్లీ కీలక ప్రకటన



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన వన్డే కెరీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్ తన కెరీర్‌లో చివరి ప్రపంచకప్ కానుందని తెలిపాడు. ఆ టోర్నీలో భారత్‌కు ప్రపంచకప్ అందించి కెరీర్‌ను ఘనంగా ముగించడమే తన లక్ష్యమని పేర్కొన్నాడు. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు ముందు జియోస్టార్‌తో మాట్లాడిన కోహ్లీ ఈ వ్యాఖ్యలు చేశాడు.

ప్రపంచకప్ గెలవడమే లక్ష్యం

50 ఓవర్ల ప్రపంచకప్‌లో ఉండే ఉత్కంఠ, తీవ్రత మరే టోర్నీలోనూ ఉండదని కోహ్లీ చెప్పాడు. ఒకే మ్యాచ్‌లో దాదాపు రెండున్నర టీ20 మ్యాచ్‌లు ఆడినంత శ్రమ ఉంటుందని, విదేశీ గడ్డపై సుమారు పది మ్యాచ్‌ల పాటు ఆ తీవ్రతను కొనసాగించడం శారీరకంగా, మానసికంగా పెద్ద సవాల్ అని వివరించాడు.

భారత్ తరపున తాను ఆడబోయే చివరి ప్రపంచకప్ ఇదేనని, అదే తనకు మరింత ప్రేరణనిస్తోందని కోహ్లీ తెలిపాడు. ప్రపంచకప్ గెలవడమే అంతిమ లక్ష్యమని, అందుకోసం పూర్తి స్థాయిలో శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు.

ప్రపంచకప్‌లో కోహ్లీ రికార్డు

వన్డే ప్రపంచకప్‌లలో కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు 37 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో 59.83 సగటుతో 1,795 పరుగులు చేశాడు. ఇందులో ఐదు శతకాలు, 12 అర్ధశతకాలు ఉన్నాయి. మొత్తంగా వన్డేల్లో కోహ్లీ 54 శతకాలతో 14 వేలకుపైగా పరుగులు సాధించాడు.

రోహిత్ దృష్టి కూడా ప్రపంచకప్‌పైనే

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రాబోయే ప్రపంచకప్‌పై తన దృష్టి ఉందని చెప్పాడు. తాను ఆడుతున్నంత కాలం కొత్త లక్ష్యాలు ఉంటాయని, ప్రస్తుతం తన ముందున్న లక్ష్యం 2027 ప్రపంచకప్ అని పేర్కొన్నాడు. ఐసీసీ టోర్నీల్లో భిన్నమైన ప్రత్యర్థులు, వేదికలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అందుకు తగిన విధంగా సన్నద్ధం కావాల్సి ఉంటుందని వివరించాడు.

భారత్, వెస్టిండీస్ మధ్య మూడు వన్డేల సిరీస్ సెప్టెంబరు 27 నుంచి తిరువనంతపురంలో ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు మొదలవుతుంది. ఈ సిరీస్ 2027 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా సాగనుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.